చంద్రబాబు ప్రమాణ స్వీకారానికి భారీ ఏర్పాట్లు

విశాలాంధ్ర-తుళ్లూరు : రాజధాని ప్రాంతమైన అమరావతిలో నారా చంద్రబాబు ప్రమాణ స్వీకారానికి ఏర్పాట్లు ప్రారంభమయ్యాయి. ఈ నెల 12న ప్రమాణ స్వీకారం జరగనున్న నేపథ్యంలో హైదరాబాద్‌కి చెందిన ఓ ఈవెంట్స్ కంపెనీ సుమారు 50 లారీల మెటీరియల్ రాజ ధాని ప్రాంతానికి చేరుకుంది. సినీ దర్శకుడు బోయపాటి శ్రీను ఆధ్వర్య ంలో స్టేజీ ఏర్పాట్లు జరగనున్నాయి. అధికారంలోకి వస్తే ప్రమాణ స్వీకారం అమరావతిలో చేస్తానని చంద్రబాబు చెప్పిన విషయం తెలిసిందే.

నాణ్యమైన విత్తనాలపై రైతుల ఆసక్తి

విశాలాంధ్ర-తాడికొండ : ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ ప్రారంభం కానుంది. ఇప్పటికే అరకొర వర్షాలు పడ్డాయి. రైతులు దుక్కుల దున్నుతున్నారు. రైతన్న సేద్యానికి సిద్ధమయ్యాడు. విత్తనాల సేకరణలు రైతన్న నిమగ్నమయ్యాడు. అధిక దిగుబడి నాణ్యమైన కంపెనీ విత్తనాలను కొనుగోలు చేసేందుకు ఆసక్తి కనబరుస్తున్నారు. వివిధ కంపెనీలకు చెందిన విత్తనాలు ఇప్పటికే గ్రామాలలో ఆయా షాపులకు చేరాయి. డీలర్స్ సైతం వ్యాపారస్తులను కలిసి తమ కంపెనీకి చెందిన విత్తనాలు కొనుగోలు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు. బెట్ట, చీడ, పీడ తెగుళ్లను తట్టుకొని అధిక దిగుబడి నిచ్చే విత్తనాలను కొనుగోలు చేసేందుకు రైతు ఆసక్తి కనబరుస్తున్నాడు. విత్తనాల సేకరణలో రైతన్న ఉన్నాడు.

అర్చన నేరెళ్ళకు డాక్టరేట్

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : గుంటూరు జిల్లా దుగ్గిరాల మండలం ఈమని గ్రామానికి చెందిన అర్చన నేరెళ్ళ రీసెర్చ్ స్కాలర్‌కు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం వారు డాక్టరేట్ ప్రదానం చేశారని హిందూ ఫార్మశి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎంవీ నాగభూషణం గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఫార్ములేషన్ అండ్ ఇవాల్యుఏషన్ ఆఫ్ ఓరల్ తిన ఫిలిమ్స్ ఆఫ్ సెలెక్టెడ్ ఎనాల్జిసిక్స్ బై క్యుబిడి'అనే అంశంపై డాక్టర్ ఎంవీ నాగభూషణం నేతృత్వంలో పరిశోధన చేసినందుకు ఏఎన్‌యూ వారు డాక్టరేట్ ప్రదానం చేసినట్లు వెల్లడించారు.

రహదారి భద్రతపై ప్రత్యేక శిక్షణ

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : రహదారి భద్రత నిబంధనలను తప్పనిసరిగా పాటించే విధంగా ఎల్ఎల్ఆర్, డీఎల్ కోసం వచ్చే అభ్యర్థులకు రహదారి భద్రతపై రూపొందించిన లఘు చిత్రాలు, ట్రాఫిక్ నిబంధ నలు, రహదారి ప్రమాదాల చిత్రాలు ప్రత్యేక స్క్రీన్‌పై ప్రదర్శించినట్లు గుంటూరు ఉప రవాణా కమిషనర్ షేక్.కరీం పేర్కొన్నారు. గురువారం గుంటూరు ఉప రవాణా కమిషనర్ కార్యాల యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక 'సేఫ్టీ డ్రైవింగ్ ఎడ్యుకేషన్ సెంటర్'ను డీటీసీ షేక్.కరీం ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఆయన ఎల్ఎల్ఆర్, డీఎల్ కోసం వచ్చే అభ్యర్థులు రహదారిపై సంపూర్ణ అవగాహన కల్పించడం, మోటార్ వాహన చట్టం మౌలిక సూత్రాలు వివరించడం, ట్రాఫిక్ సూచనలు తెలియజేయడం, చట్టాలను అతిక్రమిస్తే వాటికి విధించే జరిమానాలు, శిక్షలు తెలియజేశారు. ప్రతి రోజు కనీసం 250 మంది అభ్యర్థులకు 50 మంది బ్యాచ్ లెక్కన ఈ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించాలని కోరారు. గుంటూరు నగరంలో ప్రత్యేక తనఖీలు నిర్వహించి రహదారి భద్రత నిబంధనలను ఉల్లంఘించే వాహనదారులకు తప్పనిసరిగా రహదారి భద్రతపై అవగాహన కల్పించాలని అన్నారు. ప్రస్తుతం మన రాష్ట్రంలోని విశాఖపట్నం, విజయవాడ ఆర్టీఏ కార్యాలయంలో మాత్రమే ఈ సదుపాయం ఉందని, ఇప్పుడు మన గుంటూరు ఉప రవాణా కమిషనర్ కార్యాలయంలో రహదారి భద్రత కోసం అవగాహన సెంటర్‌ను ప్రారంభించడం జరిగిందని షేక్.కరీం వెల్లడించారు.

నసీర్ అహ్మద్‌కు జైన్ పబ్లిక్ స్కూల్ అధినేత మున్నా అభినందనలు

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్ : గుంటూరు తూర్పు నియోజక వర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందిన నసీర్ అహ్మద్‌ను జైన్ పబ్లిక్ స్కూల్ డైరెక్టర్ ఎండి మున్నా గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భ ంగా మున్నా మాట్లాడుతూ గుంటూరు తూర్పు నుంచి 31,962 ఓట్లతో విజయం సాధించటం అభినందనీయమని, ప్రజలు ఇచ్చిన ఈ మంచి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. గుంటూరు నగర అభివృద్ధికి తన వంతు సహకారాన్ని అందిస్తానని తెలిపారు.

వార్డులలో కమీషనర్ పర్యటన

విశాలాంధ్ర-తెనాలి : తెనాలి పురపాలక సంఘం వార్డులలో తెనాలి మున్సిపల్ కమీషనర్ బి.శేషన్న గురువారం విస్తృతంగా పర్యటించారు. 37వ వార్డులో బస్టాండు వెనుక ఏరియాలో సైడు కాలువలలో శానిటేషన్ పనులను పరిశీలించారు. వారు అడిగిన సమ స్యలను వెంటకే పరిష్కరిస్తామని చెప్పారు. శానిటేషన్, కార్మికులకు సూచనలిస్తూ వార్డులలో ఎప్పటికప్పుడు పరిశుభ్రపరచి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. కాలువలలో నీరు సక్రమంగా పారుదల అయ్యేవిధంగా కాలువలను శుభ్రపరచాలని చెప్పారు. కార్యక్రమంలో శానిటరి అధికారులు, కార్మికులు పాల్గొన్నారు.

ఐటిఐ ఉద్యోగ మేళా

విశాలాంధ్ర- తెనాలి : నేడు (శుక్రవారం) గవర్నమెంట్ ఐటిఐ-తెనాలి ఆవరణలో ఉద్యోగ మేళా నిర్వహించనున్నట్లు గవర్నమెంట్ ఐటిఐ, తెనాలి జిల్లా కన్వీనర్ మరియు ప్రిన్సిపాల్ రావి చిన్నవెంకటేశ్వర్లు తెలిపారు. దాదాపు 14 వస్త్ర పరిశ్రమల కంపెనీలు పాల్గొంటాయని చెప్పారు. అర్హతలు కలిగిన వారు తమ బయోడేటాతో పాటు విద్యార్హత సర్టిఫికెట్స్, ఆధార్ కార్డు జిరాక్స్ తీసుకొనిరావల యును. గవర్నమెంట్ ఐటిఐ-తెనాలి ఆవరణలో ఉదయం 10.00 గంటలకు ఇంటర్వ్యూలకు హాజరు కావలెనని తెలిపారు. వివరాలకు 9014491772 సంప్రదించగలరు.

CHANGE OF NAME

I, **SHAIK HEFEEJUNNISA** (Old Name), W/o. **SHAIK ADAM**, Resident of Door No.7-6/2-28, 3rd Line, Vengaiah Nagar, Donka Road, Guntur - 522002, Guntur District, Andhra Pradesh. I have changed my name as **SHAIK HAFEEJUNNISA** (New Name) W/o. **SHAIK ADAM**. Hereafter my name is known as **SHAIK HAFEEJUNNISA** (New Name) W/o. **SHAIK ADAM.**

డాక్యుమెంట్స్ పోయినవి

ఐదుగు శ్రీనివాసరావు, తండ్రి సుబ్బారావు, డోర్ నెం:2-145, కుంచనపల్లి, తాడేపల్లి (మండలం) గుంటూరు (జిల్లా) అనువారికి సంబంధించిన కొలనుకొండ గ్రామ డి. నెంబరు 112/10 లోయ 1.98 సెంట్లు భూమి తాలూకా ఒరిజినల్ డాక్యుమెంట్స్ (ఐదుగు సుబ్బారావు, తండ్రి వీరాస్వామి పేరిటిన గల1305/1967) తాడేపల్లిలో పోటోస్టాట్‌కు వెళ్ళుచుండగా బండినుండి జారిపోయినవి. కావున ఎవరికైన దొరికినచో దయచేసి తెలపగలరు. తగిన బహుమతి ఇవ్వబడును.

సెల్ నెంబర్ : 7989269975

CHANGE OF NAME

I am **LAKSHMI KARMURI**, my son name is **RAJMOHAN MOHITH REDDY** (Old Name), R/o.D.No:7-1-22/5, Flat No:104, Sai Mahesh Residency, Ganganammapet, Guntur (Dt), PIN:522201,A.P. My Son Name is Changed as **KARMURI MOHITH REDDY** (New Name). Hereafter my son name is known as **KARMURI MOHITH REDDY** (New Name) by **LAKSHMI KARMURI.**

భూ పోరాట యోధుడు చంద్ర రాజేశ్వరరావు

విశాలాంధ్ర-మంగళగిరి : భారత స్వతంత్ర సమరయోధుడు, సౌమ్యవాది, తెలంగాణ సాయుధ పోరాట నాయకుడు, భారత కమ్యూనిస్టు పార్టీ అగ్ర నాయకులు (సీపీఐ) అమరజీవి కామ్రేడ్ చంద్ర రాజేశ్వరరావు 110 జయంతి కార్యక్రమాన్ని మంగళగిరి సీపీఐ పార్టీ కార్యాలయంలో గురువారం ఘనంగా నిర్వహించారు. మంగళగిరి నగరంలోని సీపీఐ పార్టీ కార్యాలయంలో ముందుగా అమరజీవి కామ్రేడ్ చంద్ర రాజేశ్వరరావు చిత్రపటానికి సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నగరంలోని శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి దేవస్థానం ఎదురుగా ఉన్న చంద్ర రాజేశ్వరరావు విగ్రహానికి సీపీఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి యార్లగడ్డ వెంకటేశ్వరరావు, సీపీఐ పట్టణ సహాయ కార్యదర్శి సందం బ్రహ్మేశ్వరరావు, మండల కార్యదర్శి జాలాది జాన్ బాబు, సీపీఐ నాయకులు చిన్ని సత్యనారా యణ, పంతగాని మరియదాసు, ఏఐఎస్ఎఫ్ పట్టణ అధ్యక్షుడు హానోక్ బాబులు పాల్గొన్నారు.

ఘనంగా చంద్ర రాజేశ్వరరావు జయంతి

విశాలాంధ్ర-పెదకాకాని : స్థానిక పెదకాకాని గ్రామ సీపీఐ పార్టీ కార్యాలయం నందు సీపీఐ అగ్రనేత, పోరాట యోధుడు కామ్రేడ్ చంద్ర రాజేశ్వరరావు 110వ జయంతి వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భ ంగా చంద్ర రాజేశ్వరరావు చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పొన్నూరు నియోజకవర్గ సీపీఐ కార్యదర్శి పుప్పాల సత్యనారాయణ మాట్లాడుతూ కామ్రేడ్ చంద్ర రాజేశ్వరరావు జమీం దారీ కుటుంబంలో జన్మించినప్పటికీ ఆనాటి భారత కమ్యూనిస్టు పార్టీ ఆశయాలను అందిపుచ్చుకొని ఆనాటి జమీందారీ వ్యవస్థ, పెత్తందారి వ్యవస్థలను ఎదిరించి తన ఆస్తులను సైతం ప్రజలకు పంచిపెట్టి సీపీఐ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికై దున్నేవాడిదే భూమి పండించే వాడే ఆసామి అనే నినాదంతో దేశవ్యాప్తంగా భూ పోరాటాలు కొనసాగించినట్లు తెలిపారు. అనేకమంది పేదలకు పంట భూములు, బంజర భూములు, ఇళ్ల స్థలాలు పంచి ఇచ్చిన ఘనత ఆయనకే దక్కుతుంద న్నారు. సీపీఐ చేసిన పోరాటాలలో భాగంగా రాజ భరణాలు రద్దు, బ్యాంకుల జాతీయం చేయటం వంటివి సాధించటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా మహిళా సమైక్య కార్యదర్శి రెంటాల కుమారి, గొడ్డంటి రమణ కుమార్, గోపి, సుబ్బారావు, బొట్టు శ్రీనివాసరావు, ఆర్.మోజెస్, బాబు, దర్శిలింగా రావు, గంగ పాల్గొన్నారు.

పేద ప్రజల హృదయాల్లో రాజేశ్వరరావు చిరస్మణీయుడు

విశాలాంధ్ర- తెనాలి : భారత కమ్యూనిస్టు అగ్రనేత, భూపోరాట యోధుడు కామ్రేడ్ చంద్ర రాజేశ్వరరావు పేద ప్రజల హృదయాలలో చిరస్మరణీయులని తెనాలి నియోజకవర్గ కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి చెరుకుమల్లి సింగారావు చెప్పారు. తెనాలి గాంధీనగర్ సిపిఐ కార్యాలయంలో తెనాలి సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో గురువారం చంద్రరాజేశ్వరరావు 110వ జయంతి సభలో అధ్యక్షత వహించి ప్రసంగించారు. సోవియట్ రష్యా నుండి ఆర్డర్ ఆఫ్ లెనిన్ అవార్డు గ్రహీత, సీపీఐ జాతీయ కార్యదర్శిగా ఎన్నో సమరశీల ప్రజాపోరాటాల్లో కాకలు తీరిన యోధుడు రాజేశ్వరరావు అని అన్నారు. మన దేశంఒ 1972లో సీపీఐ నేతృత్వంలో సాగిన జాతీయ స్థాయి భూపోరాటాలకు ముందు పీఠిన ఉండి రణగర్జన చేసిన మహా యోధుడు రాజేశ్వరరావు అన్నారు. సీనియర్ నాయకులు బొల్లిముంత కృష్ణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వంచే భూ సంస్కరణల చట్టం సాధించిన కార్యదక్షుడని, నైజాం నవాబుకి వ్యతిరేకంగా ప్రజల్ని కూడదీసి సాయుధ సమరం నడిపిన గొప్ప కమ్యూనిస్టు వీరుడని పేర్కొన్నారు. కార్యక్ర మంలో సీపీఐ నాయకులు నీలాంబ్రం, పాశం వెంకటేష్, కిరణ్‌బాబు, బాలస్వామి మాట్లాడారు. సభ ప్రారంభంలో రాజేశ్వరరావు చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు.

లోకేష్‌కు శుభాకాంక్షలు : జంగాల సాంబశివరావు

విశాలాంధ్ర-తాడేపల్లి : ఉండవల్లిలోని మంగళ గిరి ఎమ్మెల్యే నారా లోకేష్ నివాసంలో గురువారం టీడీపీ సీనియర్ నాయకులు జంగాల సాంబశివరావు నారాలోకేష్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భ ంగా నారా లోకేష్ జంగాల సాంబశివ రావును అభినందించారు.

చరిత్ర సృష్టించిన లోకేష్

విశాలాంధ్ర-మంగళగిరి : మంగళగిరి నియోజకవర్గంలో నారా లోకేష్ 91,447 ఓట్ల మెజార్టీతో సరికొత్త చరిత్రను సృష్టించారని టీడీపీ, బీజేపీ, జనసేన నేతలు అన్నారు. గురువారం టీడీపీ కార్యాలయం ఎమ్మెస్సెస్ భవన్‌లో నియోజకవర్గానికి చెందిన మూడు పార్టీల నాయకులు మీడియా సమా వేశం నిర్వహించి సార్వత్రిక ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో నారా లోకేష్‌ను గెలిపించిన నియోజకవర్గ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు సమిష్టి కృషితో ఇంత ఘన విజయాన్ని సాధించామన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్దయ్య మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పు చరిత్రనే తిరగరాసిందన్నారు. ఇది ప్రజా విజయమన్నారు. ఎన్డీయేతోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని గుర్తించి ప్రజలు ఓట్లు వేశారని, వారి నమ్మకాన్ని నిలబెడతామన్నారు. రాష్ట్ర చరిత్రలో టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి 164 సీట్లలో అఖండ విజయం సాధించడం ఒక రికార్డు అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి తమ్మిశెట్టి జానకీదేవి, గుంటూరు పార్లమెంటరీ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు, బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ పంచుమర్తి ప్రసాద్ (చిన్న), మంగళగిరి పట్టణ టీడీపీ అధ్యక్షులు దామర్ల రాజు, మంగళగిరి పట్టణ ఉపాధ్యక్షులు గోవాడ దుర్గారావు, పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

- కన్నాకు, జూలకంటికి విజ్ఞప్తి చేసిన ఏపీయూడబ్ల్యూజే నాయకులు

విశాలాంధ్ర-గుంటూరు : ఫోర్త్ ఎస్టేట్‌గా పిలవబడే జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి నూతన ప్రభుత్వం కృషి చేయాలని ఏపీడబ్ల్యూజే ఉమ్మడి రాష్ట్రం మాజీ కార్యదర్శి నిమ్మరాజు, చలపతిరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏకే మోహనరావులు విజ్ఞప్తి చేశారు. సత్తనపల్లి ఎమ్మెల్యేగా నూతనంగా ఎన్నికైన కన్నా లక్ష్మీనారాయణను గుంటూరులోని ఆయన స్వగృహంలో గురువారం ఏపీడబ్ల్యూజే నాయకులు చలపతిరావు, మోహనరావులు కలసి అభినందించారు. ఈ సందర్భంగా నిమ్మరాజు చలపతిరావు మాట్లాడుతూ స్వాతంత్ర ఉద్యమం నాటి ఆంధ్ర పత్రిక మూతపడిన సమయంలో ఏపీడబ్ల్యూజే నాయకులు కె.శ్రీనివాసరెడ్డి, స్వర్గీయ అంబటి ఆంజనేయులు నాయకత్వంలో ఆంధ్ర పత్రికలో పని చేసే ఉద్యోగులు, కార్మికుల జీతభత్యాల బకాయిల కోసం పోరాటం చేశారని, అప్పట్లో కార్మికశాఖ మంత్రిగా ఉన్న కన్నా లక్ష్మీనారాయణ యాజమాన్యాలతో మాట్లాడి ఉద్యోగులకు జీతభత్యాలు పూర్తిగా ఇప్పించారని అన్నారు. జర్నలిస్టుల సమస్యలపై పూర్తి అవగాహన ఉన్న కన్నా లక్ష్మీనారాయణ రానున్న ప్రభుత్వంలో తన వంతు సహాయ సహకారాలు అందించి జర్నలిస్టుల సమస్యల పరిష్కారంతోపాటు, సంక్షేమ కార్యక్రమాలను అమలు కృషి చేయాలని కోరారు. తమను అత్యధిక మెజార్టీతో గెలిపించిన నియోజకవర్గ ప్రజలకు కన్నా లక్ష్మీనారాయణ, జూలకంటి బ్రహ్మారెడ్డిలు కృతజ్ఞతలు తెలిపారు. పల్నాడు జిల్లా అభివృద్ధి ధ్యేయంగా పని చేస్తామన్నారు. నియోజకవర్గాల్లో కార్యకర్తలు ఉద్రేకాలకు లోనై గొడవలకు వెళ్లవద్దని, పల్నాడు జిల్లా శాంతియుతంగా ఉండాలని కాంక్షిస్తున్నామన్నారు.

మొక్కలుతోనే ఆరోగ్యాన్ని పెంపొందించుకోవచ్చు

- అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ హార్టికల్చర్ రామారావు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : మానవాళికి ఆక్సిజన్ అందించే మొక్కలు నాటి వాటిని పరిరక్షిస్తూ పెంచడం ద్వారా ఆరోగ్యాన్ని పెంపొందించుకోవచ్చని అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ హార్టికల్చర్ వై. రామా రావు అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మానవత స్వచ్ఛంధ సేవా సంస్థ ఆధ్వర్యంలో రామన్నపేటలో ఉన్న జనచైతన్య వేదిక సమావేశ మందిరంలో 'అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవంపై చర్చా గోష్ఠి కార్యక్రమం గురువారం జరిగింది. రామారావు మాట్లాడుతూ అకారణంగా చెట్లను నరికి వేసే వాళ్ళకి అపరాధ రుసుం విధించడం జరుగుతుందని హెచ్చరించారు. కేబుల్, మంచినీటి సరఫరా పైపులు, విద్యుత్ స్తంభాల పనుల నిమిత్తం మొక్కలకు హాని కలుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. సిమెంట్ రోడ్లకి, డ్రైనేజీకి మధ్య కొంతమేర ఖాళీ ప్రదేశం ఉంచితేనే వర్షపు నీరు అందులోకి ఇంకి భూగర్భ జలాలు వృద్ధి చెందుతాయని అన్నారు. సామాజిక సేవా తత్పరులు యార్లగడ్డ చౌదరి మాట్లాడుతూ మనకి మార్కెట్లో దొరికే కూరగాయలు, ఆకు కూరలు విషాహారంతో సమానమని, ప్రతి ఒక్కరూ ఇంటి ఆవరణలోనే వీటిని పండించుకోవాలని సూచించారు. ఎండి రాలిన ఆకులను కాల్చకుండా వాటిని మొక్కలకు ఎరువుగా వాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మానవత ప్రెసిడెంట్ పి.విమల కుమారి, కార్యదర్శి వర్రె సుబ్రహ్మణ్యం, కోశాధికారి టీవీ సాయిరాం, డైరెక్టర్ ఉప్పల సాంబశివరావు, తుమాటి ఉమామహేశ్వరరావు, సదా శివరావు, గురవారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాజేశ్వరరావును యువత ఆదర్శంగా తీసుకోవాలి

విశాలాంధ్ర-పొన్నూరు : స్వాతంత్ర ఉద్యమానికి జమీందారు వ్యతిరేక పోరాటానికి నాయకత్వం అందించి కమ్యూనిస్టు పార్టీ నిర్మాణానికి తన సాయి శక్తుల కృషి చేసిన విశిష్ట వ్యక్తి కామ్రేడ్ చంద్ర రాజేశ్వరరావు అని ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి గుంటూరు జిల్లా కార్యదర్శి ఆరేటి రామారావు అన్నారు. కామ్రేడ్ చంద్ర రాజేశ్వరరావు 110వ జయంతి సందర్భంగా సీపీఐ కార్యాలయం వద్ద రాజేశ్వరరావు జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రజానాట్య మండలి పొన్నూరు నియోజకవర్గ అధ్యక్షులు జంపని గోవిందరాజు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆరేటి మాట్లాడుతూ చల్లపల్లి రాజా భూములు భూ పోరాటం ద్వారా పేదలకు పెంచిన ఘనత రాజేశ్వరరావుకు దక్కుతుంద న్నారు. నిజాం నవాబు నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా తెలంగాణ రైతాంగ పోరాటానికి నాయకత్వం వహించి 10వేల ఎకరాలు పేదలకు పంపిణీ చేసిన ఘనత రాజేశ్వరరావుకి దక్కుతుందని అన్నారు. ప్రపంచంలో ఎవరికీ దక్కినటువంటి ఆర్డర్ ఆఫ్ లెనిన్ అవార్డు రాజేశ్వరరావు 1994వ సంవత్సరం ఆయనఆరోగ్యం బాగుండక ఆసుపత్రిలో చేరిన సందర్భములో మన దేశ ప్రధాని పీవీ నరసిహరావు హైదరాబాదులోని డాక్టర్లను రాజేశ్వరరావును బ్రతికించమని కోడిని సంఘటనలు రామారావు వివరించారు. రాజేశ్వరరావు ఆశయ సాధన నేటి యువత నడవ వలసిన అవసరం ఎంతైనా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు గుంటూరు ఏడుకొండలు, తాడిశెట్టి పాండు రంగారావు, వెంకటేశ్వర్లు రంగారావు, గౌస్ సుభాని, దేవరకొండ శ్రీనివాస్ పాల్గొన్నారు.

టీడీపీ ఎమ్మెల్యేలకు అభినందనలు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ఈ ఏడాది మే నెల 13న జరిగిన ఎన్నికల సమయంలో ఘన విజయం సాధించిన మాజీ మంత్రి, సత్తెనపల్లి నియోజకవర్గంలో అఖండ మెజారిటీతో విజయ సాధించిన ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణకి కాపు గుంటూరు పార్లమెంటరీ అధ్యక్షులు మిరియాల గోపి కుమార్ ఆధ్వర్యంలో కాపు నాయకులు, అభిమానులు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ మేరకు గురువారం కన్నవారితోటలో ఉన్న ఆయన స్వగృహంలో కన్నా లక్ష్మీనారాయణను కలిసి శాలువా పుష్ప గుచ్ఛంతో ఘనంగా సత్కరించారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో అఖిల భారత పంచాయితీ పరిషత్ జాతీయ ఉపాధ్యక్షులు జాస్తి వీరాంజనేయులు, టీడీపీ సాంస్కృతిక విభాగం గుంటూరు జిల్లా అధ్యక్షులు పప్పుల దేవదాసు, కాపు నాయకులు మిరియాల ప్రసాదరావు, దేగల వెంకటేశ్వరరావు, గంటా పెద్దబ్బాయి, గంటా మౌనిక, చింతా రజని, చింతా వాసు, రామారావు, విన్నకోట శ్రీనివాసరావు, గట్టు కోటయ్య, కొమ్మినేని శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

గళ్లా మాధవికి శుభాకాంక్షల వెల్లువ

విశాలాంధ్ర-గుంటూరు : గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యేగా అఖండ మెజారిటీతో గెలిచిన గళ్ళ మాధవికి అభినందనల వెల్లువ కొనసాగుతుంది. గురువారం కూడా పార్టీ శ్రేణులు, ప్రజలు, వివిధ వర్గాల నాయకులు, పలువురు అధికారులు ఎమ్మెల్యే గళ్ళా మాధవిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలకు ప్రభుత్వం ద్వారా లబ్ది చేకూరే విధంగా పరిపాలన అందిస్తానని గళ్ళా మాధవి హామినిచ్చారు. తెలుగుదేశం పార్టీ కార్యదర్శి సుఖవాసి శ్రీనివాస్, సాలిమిటి మార్క్ల జన్మదినాన్ని పురస్కరించుకోని కేక్ కట్ చేపించి వారికి శుభాకాంక్షలు తెలిపారు.

కుటమిది చారిత్రక విజయం

- పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్

విశాలాంధ్ర-పొన్నూరు : రాష్ట్రంలో కూటమి సునామీకి వైసీపీ తుడిచిపెట్టుకు పోయిందని పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ పేర్కొన్నారు. స్థానిక ధూళిపాళ్ల వీరయ్య చౌదరి మెమోరియల్ కళ్యాణ మండపం నందు గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటా మన్నారు. పొన్నూరు నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని, దోపిడీలు, దౌర్జన్యాలను సహించే ప్రసక్తి లేదని ఆయన తెలిపారు. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వంద సిద్ధం సభలు పెట్టినా, అధికార దుర్వినియోగానికి పాల్పడినా, పోలీసు అధికారులను చెప్పుచేతల్లో పెట్టుకొని ప్రతిపక్ష అభ్యర్థులపై ప్రయోగించినా, నడిరోడ్డుపై ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసినా ప్రజలు కూటమివైపు నిలబడ్డారని ఆయన పేర్కొన్నారు. ఎన్నికల ముందు జగన్మోహన్ రెడ్డి వై నాట్ 175 అని పిలుపు ఇస్తే.. కనీసం 10 శాతం సీట్లు కూడా దక్కలేదని ఎద్దేవా చేశారు. 5 ఏళ్ల క్రితం ప్రజావేదిక కూల్చివేయడం ద్వారా జగన్మోహన్ రెడ్డి పతనానికి నాంది పడిందన్నారు. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సాక్షిగా రాజధాని అమరా వతికి మద్దతు ఇచ్చి తీరా గెలిచిన తర్వాత ఏ విధంగా మూడు ముక్కలాటలు ఆడారో అందరికీ తెలుసన్నారు. ఇసుక దోపిడీకి పాల్పడటంతో వేలాది మంది పేదలు ఉపాధి కోల్పోయారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. 2019-24 మధ్య పేదలకు పని లేకుండా పోయిందని, ప్రజలపై ధరల భారం వేశారని ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ మండిపడ్డారు. తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడును అక్రమంగా అరెస్ట్ చేసిన సందర్భంగా జనసేనాని పవన్ కల్యాణ్ ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకుండా చూస్తానని ప్రకటించినరోజే రాష్ట్రంలో వైసీపీ భూస్థాపితమైందని ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ అభిప్రాయ పడ్డారు. ఈ కార్యక్రమంలో పొన్నూరు నియోజకవర్గ టీడీపీ, జనసేన, బీజేపీ ముఖ్యనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విశాలాంధ్ర గుంటూరు జిల్లా

చంద్రబాబుపైనే ముస్లింల నమ్మకం

- ఎంహెచ్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు షేక్.ఖాజావలి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : టీడీపీ, బీజేపీతో పొత్తు పెట్టుకున్నప్పటికీ ఈ రాష్ట్రంలోని ముస్లింలు చంద్రబాబుపై ఉన్న నమ్మకంతోనే అత్యధిక సంఖ్యలో ముస్లింలు కూటమికి ఓటు వేశారని ముస్లిం హక్కుల పోరాట సమితి (ఎంహెచ్ పీఎస్) రాష్ట్ర అధ్యక్షులు షేక్.ఖాజావలి పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. 2019 నుంచి 2024 వరకు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం మైనార్టీలకు వ్యతిరేకంగా చేస్తున్న కార్య క్రమాలకు వ్యతిరేకంగా అనేక మైనార్టీ సంఘాలు ముఖ్యంగా ఎంహెచ్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఫారుక్ షిబ్లి తనపై రాష్ట్ర ప్రభుత్వం అనేక కేసులు పెట్టినప్పటికీ వాటికి లెక్క చేయకుండా రాష్ట్ర వ్యాప్తంగా పర్యటించి ముస్లింలను చైతన్య వంతులు చేయడానికి కృషి చేసినట్లు తెలిపారు. రాయలసీమలో ముస్లింలు టీడీపీకి మద్దతు ఇవ్వడంలో షిబ్లీ పాత్ర గణనీయంగా ఉందని, అదేవిధంగా ఎన్నికల సమయంలో గుంటూరు నగరంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మైనార్టీ సంఘాల నాయకులను ఆహ్వానించి రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించి టీడీపీకి పని చేసే విధంగా కృషి చేశారన్నారు. చంద్రబాబు తన మంత్రివర్గంలో ముస్లింలకు సముచిత స్థానం కల్పించడంతో పాటు శాసన మండలిలో, రాజ్యసభలో కూడా తగిన ప్రాతినిధ్యం కల్పించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో ఎంహెచ్‌పీఎస్ నాయకులు షేక్ కుదిరి, ఎస్ఎం భాష, షేక్ షాకీర్, షేక్ యాసిన్ పాల్గొన్నారు.

హత్య కేసులో ఇద్దరు అరెస్టు

విశాలాంధ్ర-మేడికొండూరు : అక్రమ సంబంధ అనుమాన నెపంతో జరిగిన హత్య కేసులో ఇరువురి ముద్దాయిలను మేడికొండూరు పోలీసులు గురువారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపారు. తుళ్లూరు డీఎస్పీ అశోక్ కుమార్ గౌడ్ తెలిపిన కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. గుంటూరు రూరల్ మండలం పెదపలకలూరు గ్రామానికి చెందిన తోట బాలకృష్ణ తన భార్యతో అక్రమ సంబంధం వ్యవహారం నడుపుతున్నాడని తన నివాసానికి సమీపంగా నివాసం ఉండే షేక్ రషీద్ పై అనుమానం పెంచుకున్నాడు. ఎలాగైనా అతనిని అంతమొందించాలని పథకం పన్నాడు. అందులో భాగంగా మే 30 న పెదపలకలూరు నుండి కారుపై తోట బాలకృష్ణ పేరేచర్లకు వచ్చి, తిరుగు ప్రయాణమై వెళుతున్నాడు. పేరేచర్ల నుండి పలకలూరు వెళ్లే మార్గం మధ్యలో పేరేచర్ల పరిధిలోని పెట్రోల్ బంకు దగ్గరకు వచ్చే క్రమంలో ఎదురుగా ద్విచక్ర వాహనంపై షేక్ రషీద్ అతని స్నేహితుడు రసూలు ఇరువురు రావడానికి బాలకృష్ణ గమనించాడు. తన కారు వేగం పెంచి ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనాన్ని బలంగా ఢీ కొట్టాడు. ఈ సంఘటనలో ద్విచక్ర వాహనం మీద ఉన్న రషీ దు, రసూలు ఇరువురు కింద పడిపోయారు. చిన్నప్పటికి తన కోపం చల్లారని బాలకృష్ణ కారు దిగి రసీదు పైన హత్యాయత్నం చేశాడు. ఈ కార్యక్రమంలో మేడికొండూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ డి జయరావు, సబ్ ఇన్స్పెక్టర్ వాసు, పలువురు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

లక్ష్మీ నరసింహుని ఆలయాన్ని దర్శించిన నారా లోకేష్

విశాలాంధ్ర-మంగళగిరి : టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంగళగిరి ఎమ్మెల్యేగా గెలిచిన అనంతరం నారా లోకేష్ తొలిసారిగా ఆయన సతీమణి నారా బ్రాహ్మణితో కలిసి గురువారం మంగళగిరి శ్రీ లక్ష్మి నరసింహస్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ మర్యాదలతో దేవస్థాన ఈఓ రామకోటి రెడ్డి నారా లోకేష్ దంపతులకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. తొలుత లక్ష్మీ నరసింహస్వామి వారిని దర్శించుకుని, అనంతరం రాజ్యలక్ష్మి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంగళగిరి ఎమ్మెల్యే నారా లోకేష్ వెంట టిడిపి అధికార ప్రతినిధి తమ్మిశెట్టి జానకిదేవి నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్దయ్య, పట్టణ అధ్యక్షులు దామర్ల రాజు, పట్టణ ఉపాధ్యక్షులు గోవాడ దుర్గారావు, గుత్తికొండ ధనుంజయరావు, గాజుల శ్రీనివాసరావు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజలు ఎంత విజ్ఞులో తెలిపిన ఎన్నికల ఫలితాలు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : దేశంలో విద్వేష, విధ్వంస రాజకీయాలకు ప్రజలు బుద్ధి చెప్పారని ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు అన్నారు. సార్వత్రిక ఎన్నికల ఫలితాలు కేంద్రంలో బీజేపీకి..రాష్ట్రంలో వైసీపీకి గొప్ప గుణపాఠమని, ప్రజలు ఎంత విజ్ఞులో ఈ ఫలితాలు తెలియజేశాయన్నారు. స్థానిక అవగాహన సంస్థ కార్యాలయంలో '2024 ఎన్నికల ఫలితాల విశ్లేషణపై సభ జరిగింది. ఈ సభకు ఎల్ఐసీ ట్రేడ్ యూనియన్ నాయకులు వీవీకె సురేష్ అధ్యక్షత వహించారు. అనంతరం కెఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో టీడీపీ నాయకత్వంలోని కూటమి సాధించిన ఘన విజయం అపూర్వమని అన్నారు. వైసీపీ ప్రభుత్వ అహంకార, నిరంకుశ విధానాలకు ఇది చెంపపెట్టు అని, వైసీపీ పార్టీకి బలం, బలహీన జగనే అని పేర్కొన్నారు. ఉవ్వెత్తున ఎగిసిన ప్రజా తీర్పు స్పష్టం చేసినట్లు తెలిపారు. మోదీ ప్రభుత్వం తీసుకొచ్చిన ల్యాండ్ టైటిల్లింగ్ చట్టం ప్రజా వ్యతిరేక విధానాలను అత్యుత్సాహంతో అమలు చేయడం కూడా వైసీపీ పుట్టి ముంచిందన్నారు. వివిధ రూపాల్లో ప్రజలుపై పెను భారాలు మోపటం, అభివృద్ధి కార్యక్రమాలను విస్మరించటం, బటన్ నొక్కుడుపైనే ఆధార పడటం, రాజధానిపై యూటర్న్ తీసుకోవటం వంటివి జనాగ్రహానికి గురిచేశాయన్నారు. విశ్లేషకులు మల్లిఖార్జున రావు మాట్లాడుతూ బీజేపీని దేశ ప్రజలు వ్యతిరేకించారనటంలో వాస్తవం లేదన్నారు. దక్షిణాదిలో వచ్చిన గెలుపే దానికి నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో కొండా శివరామిరెడ్డి, డాక్టర్ కొల్లా రాజమోహన్, జొన్నలగడ్డ రామారావు తదితరులు పాల్గొన్నారు.

BEFORE THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL
D.No.31-31-21, SRI SAI BABA STREET, DABAGARDENS, VISAKHAPATNAM.

O.A. No. 192/2022
(Summons under sub-section (4) of section 19 of the Act, read with sub-rule (2A) of rule 5 of the debt Recovery Tribunal (Procedure) Rules, 1993)

Between :
Union Bank of India, (e-Corporation Bank) Guntur - Lakshmipuram Branch, Rep. by its Chief Manager, Brundavan Gardens, Guntur. ...Applicant
AND
M/s. S. Gulzar Mohammed & Co, rep. by its Mg. Partner and Others. ....Defendants

To:
D-1: M/s. S. Gulzar Mohammed & Co, rep. by its Mg. Partner - Shaik Mohammed Jaffer, R/o.Dr.No.13-8-188,G.T.Road, Opp.RTC Bus Stand, Guntur-522 001.
D-2: Shaik Mohammed Jaffer, S/o.Gulzar Mohammed, R/o.Dr.No.14-4-211, GMC No.838, 6th Line, Pothurivari thota, Guntur - 522 001.
D-3: Wahidunnisa Begum, W/o.Gulzar Mohammed, R/o.Dr.No.14-4-211, GMC No.838, 6th Line, Pothuri Vari thota, Guntur - 522 001.
D-4: Shaik Gulzar Mohammed, S/o.Shaik Intiaz Basha, R/o.Dr.No.12-11-236, 4th Line, Ramireddy Thota, Guntur - 522 001.

SUMMONS BY WAY OF PAPER PUBLICATION
WHEREAS the applicant has instituted an application U/S 19 of the Recovery of Debts due to Banks and Financial Institutions Act. 1993 against you for the recovery of some mentioned therein together with current and future interest and other reliefs. You are here by summoned to appear and file return statement before this tribunal at **10.30am** or at such time immediately thereafter according to the convenience of Tribunal on **11-06-2024** to answer the claim. If you intend to file any documents, you may file the same with a list along with the written statement. You should file your registered address and a memo of appearance when you enter appearance before the Tribunal either in person or by a Pleader/Advocate duly instructed. Take notice that, in default of, your appearance on the day mentioned herein before, the proceeding will be heard and determined in your absence.

REGISTRAR, DEBTS RECOVERY TRIBUNAL, VISAKHAPATNAM

విశాలాంధ్ర పల్నాడు జిల్లా

అల్లర్లకు పాల్పడితే చర్యలు తీసుకుంటాం

– అడిషనల్ ఎస్పీ శ్రీహనుమంతరావు

విశాలాంధ్ర-దుర్గి : గ్రామాల్లో అల్లర్లకు పాల్పడితే చర్యలు తీసుకుంటామని గుంటూరు ఏఆర్ అడిషనల్ ఎస్పీ శ్రీహనుమంతరావు హెచ్చరించారు. స్థానిక పోలీసు స్టేషన్‌లో గురువారం ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పల్నాడు ప్రాంతం కొన్ని సంవత్సరాలుగా కక్షలు, కార్పణ్యాలకు నిలయంగా ఉందన్నారు. ఈ క్రమంలో మండల పరిధిలోని జంగమహేశ్వర పాడు గ్రామంలో ఒకే సామాజిక వర్గం (యాదవులు)రెండు వర్గాలుగా విడిపోయారని, 2019లో వారి మధ్య గొడవలు జరిగి టీడీపీ వారు గ్రామం వదిలి పోయారని చెప్పారు. ఈ నెల 4వ తేదీన జరిగిన ఎన్నికల ఫలితాలు సందర్భంగా గ్రామం నుంచి వెళ్లిన 70 టీడీపీ కుటుంబాలో 20 మంది తమతమ ఇండ్లు చూసుకునేందుకు గ్రామానికి చేరుకున్నారు. ఈ క్రమంలో తమ ఇండ్లు చూసుకుంటూ ప్రక్కనున్న ప్రత్యర్థులకు చెందిన 10 ఖాళీ ఇళ్ళలో చొరబడి ధ్వంసం చేశారు. దీనిని దృష్టిలో పెట్టుకొని 21మంది విధ్వంసకారు లను వెంటనే అదుపులోకి తీసుకుని వారిపై నాన్ బెయిలబుల్ కేసు నమోదు చేసి కోర్టుకు హాజరు పరుస్తామని అన్నారు. పోలీసులు ఏ పార్టీకి సానుకూలం కాదని, చట్ట ప్రకారం పని చేస్తామని, అధికార పార్టీకి అనుకూలంగా ఉంటామని భావించవద్దు అన్నారు. సమస్యాత్మక గ్రామాలను గుర్తించామని, జిల్లా ఎస్పీ మాలికా గార్గ్ ఆధ్వర్యంలో పటిష్ఠమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ఈకార్యక్రమంలో అడిషనల్ డీఎస్పీ రామకృష్ణమాచారి, గురజాల డీఎస్పీ శ్రీనివాసరావు, కారంపూడి సర్కిల్ సీఐ ఆళ్ళహరి శ్రీనివాసరావు, స్థానిక ఎస్సై కోటయ్య ఉన్నారు.

చంద్రబాబు ప్రమాణస్వీకారం కోసం రాష్ట్రం ఎదురుచూస్తోంది: జీవీ



విశాలాంధ్ర-వినుకొండ : నవ్యాంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రిగా మరోసారి చంద్రబాబు ప్రమాణస్వీకారం కోసం యావత్ రాష్ట్రం వేయికళ్లతో ఎదురు చూస్తున్నామని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, వినుకొండ ఎమ్మెల్యేగా ఎన్నికైన జీవీ ఆంజనేయులు అన్నారు. మార్పుకోసం కసిగా ఓట్లు వేసిన ప్రజలంతా విజనరీ చంద్రబాబు ఎప్పుడెప్పుడు ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేస్తారా, జరిగిన అరాచకాలు, అన్యాయాల్ని ఎప్పుడు చక్కదిద్దుతారా అనే అంతా నిరీక్షిస్తున్నారన్నారు. ముగిసిన సార్వత్రిక ఎన్నికల్లో వినుకొండ నుంచి అత్యధిక మెజార్టీ సాధించిన సందర్భాన్ని పురస్కరించుకుని జీవీ ఆంజనేయులు గురువారం ఉండవల్లిలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, కాబోయే ముఖ్యమంత్రి చంద్రబాబును మర్యాదపూర్వకంగా కలిశారు. సతీమణి లీలావతితో కలిసి చంద్రబాబుకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. నూతన ప్రభుత్వం ఏర్పాటు పూర్తయిన తర్వాత పోలవరం, అమరావతి పునర్నిర్మాణం, పరిశ్రమలు, పెట్టుబడులకు ఆహ్వానంతో పాటు గడిచిన అయిదేళ్లుగా జరిగిన దుర్మార్గాలన్నింటినీ ఒక్కొక్కటిగా ఆధారాలతో సహా బయటపెట్టి చట్టప్రకారమే వైకాపా దొంగలముఠా అందరికీ చర్యలు తీసుకుంటామనీ తెలిపారు. ఆ దిశగా జూన్-12న చంద్రబాబు ప్రమాణస్వీకారం కోసం ప్రజలందరిలో పాటు, తాము టీడీపీ నాయకులు, శ్రేణులంతా ఎదురుచూస్తున్నామన్ని జీవి అన్నారు.

144 సెక్షన్ తొలగేదెప్పుడో?

విశాలాంధ్ర-సత్తెనపల్లి : సార్వత్రిక ఎన్నికల ప్రక్రియ ముగిసిన ఎన్నికల కమిషన్ ఈరోజు తో నోటిఫికేషన్ కార్యక్రమం ముగిసినది అని ప్రకటించిన సత్తెనపల్లి పట్టణంలో మాత్రం 144 సెక్షన్ అమలు పేరుతో నిర్బంధ కర్ఫ్యూ కొనసాగుతున్నది ఎన్నికల అనంతరం నియోజకవర్గంలో జరిగిన అల్లర్ల నేపథ్యంలో విధించిన 144 సెక్షన్ నేటికీ కొనసాగుతూ ఉన్నది ఎన్నికల అనంతరం కొంతకాలం కొనసాగు తుందని భావించినప్పటికీ జిల్లా పోలీస్ యంత్రాంగం వ్యాపార సంస్థలు ఇతర అన్ని రకాల సంస్థలను మూసి వేయవలసిందిగా జూన్ 2 నుండి నిర్బంధంగా కర్ఫ్యూ వాతావరణం ఏర్పాటు చేశారు చిన్నాచితక వ్యాపారాలు నిర్వహిస్తున్న వారు వీధి వ్యాపారస్తులు పోలీసు నిబంధన వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు ఒకపక్క వ్యాపారులు నష్టపోతున్న మరోపక్క సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారు. చివరకు పాలు పెరుగు కూరగాయల వంటి నిత్యవసరాల కోసం కూడా ప్రజలు గత నాలుగు రోజులుగా సత్తెనపల్లి పట్టణంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారు. దీనిపై జిల్లా అధికారులు వెంటనే స్పందించి సత్తెనపల్లి ప్రాంతంలో పూర్వపు స్థితిని తీసుకురావాలని 144 సెక్షన్‌కి సడలింపు నివ్వాలని ప్రజలు కోరుతున్నారు దీనిపై ప్రజా నాయకులు స్పందించి త్వరితగతిన జనజీవన ప్రవంతిని పూర్వపు స్థితికి తీసుకురావాలని ప్రజల కోరు తున్నారు.

మహారాజశ్రీ వినుకొండ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఓ.యస్. నెం. 116/2023

పిటీషన్:
గుర్రం కృష్ణారావు మరియు 3 గురు ఇతరులు (రి. బై ఇట్స్ జి.పి.ఎ కం సేల్ అగ్రిమెంట్ హోల్డర్ ఎ. మణికంఠచారి) .... వాదులు

ఎదరి

పెంట్యాల సురేష్ మరియు 7గురు ఇతరులు .... ప్రతివాదులు

టు :
డి2: ఒట్ల హరేంద్ర, తండ్రి సత్యనారాయణ, వయస్సు సుమారు 30 సం॥లు, అడుసుమల్లి గ్రామం, పర్చూరు మండలం, బాపట్ల జిల్లా.
డి5: సూరాబత్తిని శ్రీనివాసరావు, తండ్రి ఆంజనేయులు, వయస్సు సుమారు 44 సం॥లు, వినుకొండ టౌన్, పల్నాడు జిల్లా.
డి6: చింతా రమాదేవి, భర్త శ్రీనివాసరావు, వయస్సు సుమారు 39 సం॥లు, వేల్పూరు గ్రామం, శావల్యాపురం మండలం, పల్నాడు జిల్లా.
డి7: ముళ్ళమూరి వెంకటరమణ, భర్త అయ్యన్న, వయస్సు సుమారు 35 సం॥లు, వేల్పూరు గ్రామం, శావల్యాపురం మండలం, పల్నాడు జిల్లా.
డి8: పరుచూరి సాంబశివరావు, తండ్రి వెంకటస్వామి, వినుకొండ టౌన్, పల్నాడు జిల్లా.
(2వ ప్రతివాది మరియు 5, 6, 7, 8వ ప్రతివాదులు)

పై నెంబరు దావాలో వాది మీ నుండి పరిహారం పొందు నిమిత్తం, సదరు దావా నందు దావా విషయాలు మీకు తెలియజేయటానికి అనేకసార్లు మీకు శ్రీ కోర్టు వారి ఆర్డర్ మేరకు దావా సమన్సు కోర్టు ద్వారాను, పోస్టల్ సర్వీసు ద్వారాను మీకు పంపినటప్పటకి మీరు బుద్ధిపూర్వకంగా తీసుకోకుండా ఏదో ఒక కారణంతో రిటన్ చేయించుచూ కాలయాపన చేయించుచున్నారు. ఇటువంటి సందర్భంలో శ్రీ కోర్టు వారి యొక్క ఆర్డర్ మేరకు సదరు దావా విషయాలను మీకు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయటమైనది. సదరు దావా యొక్క వాయిదా తేది. 27-06-2024న కలదు. ఆ రోజున మీరు గానీ, మీ తరపున వకీల్ ద్వారా గానీ, పై తెలిపిన కోర్టు నందు ఉదయం 10:30 ని॥లకు హాజరు అయి మీ యొక్క ఆక్షేపణలు తెలియజేయవలసినది, లేనియెడల మీ పరోక్షమందు సదరు దావాను పరిష్కరించుదురని ఇందుమూలముగా ఈ పేపరు ప్రకటన నోటీసు ద్వారా మీకు తెలియజేయటమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో)

వాయిదా తేది: 27.06.2024

కాపూరి గోపినాథ్, భావన రామమోహన్ రావు
సిహెచ్. శ్రీనివాసరావు, జి.హుస్సేన్
వాదుల తరపు న్యాయవాదులు, వినుకొండ,
సెల్ నెం. 9440016125, 9441114779

మహారాజశ్రీ వినుకొండ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఓ.యస్. నెం. 234/2023

పిటీషన్:
గంగిరెడ్డి శ్రీనివాసులరెడ్డి .... వాది

ఎదరి

కానాల గురవారెడ్డి, తండ్రి లింగారెడ్డి, వయస్సు సుమారు 47 సం॥లు, పాతచెరుకుంపాలెం గ్రామం & పోస్టు, నూజెండ్ల మండలం, పల్నాడు జిల్లా, ఆంధ్రప్రదేశ్ .... ప్రతివాది

పై నెంబరు దావాలో వాది మీ నుండి పరిహారం పొందు నిమిత్తం, సదరు దావా నందు దావా విషయాలు మీకు తెలియజేయటానికి అనేకసార్లు మీకు శ్రీ కోర్టు వారి ఆర్డర్ మేరకు దావా సమన్సు కోర్టు ద్వారాను, పోస్టల్ సర్వీసు ద్వారాను మీకు పంపినటప్పటకి నీవు బుద్ధిపూర్వకంగా తీసుకోకుండా ఏదో ఒక కారణంతో రిటన్ చేయించుచూ కాలయాపన చేయించుచున్నావు. ఇటువంటి సందర్భంలో శ్రీ కోర్టు వారి యొక్క ఆర్డర్ మేరకు సదరు దావా విషయాలను నీకు తెలియజేయటానికి ఈ పేపరు నందు నోటీసును ప్రకటించటమైనది. సదరు దావా యొక్క వాయిదా ది.19-06-2024న కలదు. ఆ రోజున నీవు గానీ, నీ తరపున వకీల్ ద్వారా గానీ, పై తెలిపిన కోర్టు నందు ఉదయం 10:30 ని॥లకు హాజరు అయి నీ యొక్క ఆక్షేపణలు తెలియజేయవలసినది లేనియెడల నీ పరోక్షమందు సదరు దావాను పరిష్కరించుదురని ఇందుమూలముగా ఈ పేపరు ప్రకటన నోటీసు ద్వారా నీకు తెలియజేయటమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో)

వాయిదా తేది: 19-06-2024

బి.రామకోటిరెడ్డి, భావన రామమోహన్‌రావు
వాది తరపు న్యాయవాదులు, వినుకొండ,
సెల్ : 8522910788, 9441114779

చంద్ర రాజేశ్వరరావు ఆశయాలు కొనసాగిస్తాం

విశాలాంధ్ర-చిలకలూరిపేట : చంద్ర రాజేశ్వరరావు ఆశయాలను కొనసాగిస్తామని సీపీఐ చిలకలూరిపేట ఏరియా ఇన్‌ఛార్జ్ కార్యదర్శి నాగభైరు రామ సుబ్బాయమ్మ అన్నారు. గురువారం పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో అరమవీరుడు చంద్ర రాజేశ్వరరావు జయంతిని నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి ఆయనకు ఘనంగా జయంతి నివా ళులు అర్పించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ కార్యదర్శి నాగభైరు రామ సుబ్బాయమ్మ మాట్లాడుతూ చంద్ర రాజేశ్వరరావు సీపీఐ జాతీయ కార్య దర్శిగా పని చేశారన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో పాల్గొన్నారని, తనకున్న వేలాది ఎకరాలు భూమిని పేద ప్రజలకు పంచారన్నారు. దేశంలో రాష్ట్రంలో లక్షలాదిమంది పేదలకు సాగుభూమి నివేశస్థలాలు పంచారు. అంటరానితనానికి వ్యతిరేకంగా పోరాడా రని పేర్కొన్నారు. మతోన్మాద శక్తులకు వ్యతిరేకంగా పోరాడారని, దళిత, గిరిజన, మైనారిటీ వర్గాలపై దాడులు జరిగితే వెంటనే స్పందించి స్వయంగా వెళ్ళే వారని, ఉభయ కమ్యూ నిస్టు పార్టీల ఐక్య కార్యాచరణ ముందుకు సాగాలని కోరుకునేవారని తెలిపారు, కార్యక్రమంలో చిలకలూరిపేట పట్టణ సీపీఐ కార్యదర్శి పేలూరి రామారావు, సీపీఐ నాయకులు ఆరాధ్యుల రామకృష్ణ, బొంతా భగత్‌సింగ్, ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య పట్టణ కార్యదర్శి బి. లలిత, మహిళా సమైక్య నాయకులు తోట నరసమ్మ, గూడూరు సుబ్బాయమ్మ, వీరమ్మ, వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

నాగార్జున సాగర్ కుడి కాలువలో

పూడికలు తీయించి షట్టర్లు ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర-వినుకొండ : నాగార్జున సాగర్ కుడి కాలువలో పూడికలు తీయించి షట్టర్లు లేని చోట షట్టర్లు ఏర్పాటు చేయాలి. చెట్లను తొలగించి రిపేర్లు చేయించి చివరి భూములకు నీళ్లు అందేలా చూడాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఉలవలపూడి రాము నూతన ప్రభుత్వాన్ని రైతుల పక్షాన విజ్ఞప్తి చేశారు. పల్నాడు జిల్లా వినుకొండ లోని రైతు సంఘం కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం పల్నాడు జిల్లా సమితి ఆధ్వర్యంలో పత్రికా విలేకరుల సమావేశాన్ని నిర్వహి ంచడం జరిగింది. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఉలవలపూడి రాము మాటాడుతూ నాగార్జునసాగర్ కుడి కాలువ ఆయకట్టు కింద లక్షలాది ఎకరాలు భూమి కుడి కాలవపై ఆధార పడి రైతులు వ్యవసాయం కొనసాగిస్తు న్నారని అంతేకాకుండా రెండు జిల్లాల ప్రజలకి తాగునీరు కూడా కుడికాల ద్వారానే అందుతుందని అనేకసార్లు ఎన్ఎస్పీ అధికారులకు జిల్లా కలెక్టర్‌కు కుడి కాలువ మరమ్మతులు చేయించి చివరి భూములకు నీరందేలా చూడాలని ఎన్నిసార్లు వినతి పత్రాలు ఇచ్చినప్పటికీ గత ప్రభుత్వం పట్టించుకున్న పాపాన పోలేదని ఆంధ్రప్రదేశ్లో నూతనంగా ఏర్పడే ప్రభుత్వం పట్టించుకోని నాగార్జునసాగర్ కుడి కాలువ మరమ్మత్తుల వెంటనే చేయించి చివరి భూములకు నీళ్లు అందేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. బ్యాంకుల్లో రైతుల రుణాలను వెంటనే ఇవ్వాలని రెండు లక్షల రూపాయలు వరకు రైతులు తీసుకున్న రుణాలు సున్న వడ్డీ పై ఇవ్వాలని ఆ పైన తీసుకున్న రుణాలపై పావలా వడ్డీ తీసుకునే విధంగా నూతన ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని కోరారు. రెవెన్యూ ఆఫీసుల్లో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే నూతన ప్రభుత్వం పరిష్కరించి కౌలు రైతులకు గుర్తింపు కార్డులను భూ యజమానితో సంబంధం లేకుండా ఇప్పించాలని వాటిపై రుణాలు కూడా ఇచ్చే విధంగా చూడాలని అదేవిధంగా రైతులకు ఇచ్చే పాస్ పుస్తకాలు ఆన్లైన్లో వెంటనే అయ్యేలా చూడాలని రైతులకు ఇబ్బంది లేకుండా తగు చర్యలు తీసుకోవాలని నూతన ప్రభుత్వాన్ని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఉలవలపూడి రాము ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రైతు నాయకులు చీరాల అంజయ్య, పిన్ని పోయిన వెంకటేశ్వర్లు, పొట్లూరు వెంకటేశ్వర్లు, కొప్పరపు మల్లికార్జునరావు, పాల్గొన్నారు.

నమోదైన కేసుల దర్యాప్తు వేగవంతం

– ఇప్పటికి 85 మందిని అరెస్టు చేశాం ; జిల్లా ఎస్పీ మలికా గార్గ్

విశాలాంధ్ర-నరసరావుపేట : పల్నాడు జిల్లాలో వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో ఎన్నికల ఫలితాలు విడుదలైన తర్వాత జిల్లా వ్యాప్తంగా 144 సెక్షన్ అమలులో ఉన్నప్పటికీ కొంతమంది గుంపులుగా చేరి గ్రామాల్లో విచ్చలవిడిగా తిరుగుతూ ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేసి, ప్రత్యర్థుల ఇళ్లపై దాడులు చేసిన సంఘటనలపై కేసులు నమోదు చేశామని జిల్లా ఎస్పీ మాలికా గార్గ్ పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ కార్యాలయం గురువారం విడుదల చేసిన ప్రకటనలో ఎన్నికల కేసుల దర్యాప్తును ప్రత్యక్షంగా తాను పర్యవేక్షిస్తూ దర్యాప్తు అధికారులకు తగు సూచనలు చేస్తున్నానని ఎస్పీ పేర్కొన్నారు. దర్యాప్తులో భాగంగా జిల్లాలో వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో ఇప్పటివరకు 38 కేసులు నమోదు చేసి, 274 మందిని ముద్దాయిలుగా గుర్తించి, 85 మందిని అరెస్టు చేయడం జరిగిందని. కొంతమంది పరారీలో ఉన్నారని, వారిని కూడా త్వరలోనే పట్టుకుంటామని ఎస్పీ తెలిపారు. గురువారం ఒక్క రోజే వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో 72 మందిని అరెస్టు చేశామని, వారిని రిమాండ్‌కి పంపిస్తామని, ఎవరైనా ప్రభుత్వ ఆస్తులైన గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, విలేజ్ క్లినిక్‌లపై దాడులు చేసిన, ప్రైవేటు ఆస్తులను ధ్వంసం చేసిన, వ్యక్తిగత దాడులకు పాల్పడిన అట్టి వారిపై కేసులు నమోదు చేసి జైళ్లకు పంపించడం జరుగుతుందని ఎస్పీ హెచ్చరించారు.

మండలంలో స్పీడ్ అందుకున్న సైకిల్

విశాలాంధ్ర-రెంటచింతల : 2024 మే 13న జరిగిన సార్వత్రిక ఎన్నికల నేపధ్యంలో మంగళవారం జరిగిన కౌంటింగ్లో రెంటచింతల మండలంలో టీడీపీ సైకిల్ జోరు కొనసాగింది. మండలంలోని రెంటచింతల, గోలి, తుమ్మకోట, జెట్టిపాలెం, మిట్టగుడపాడు, పాలువాయి గేటు, మంచికల్లు గ్రామాలలో టీడీపీ గతంలో ఎన్నడూ లేని విధంగా భారీ మెజార్టీలను సాధించింది. రెంటాల, పాలువాయి, పశర్లపాడు, మల్లవరం గ్రామాలలో వైఎస్సార్‌సీపీ తన పట్టు నిలుపుకుంది. రెంటచింతలలో 908, తుమ్మకోటలో 1942, మంచికల్లు 340, పాలువాయిగేటు 673, మిట్టగుడిపాడు 273,గోలి 202, జెట్టిపాలెం 551 ఓట్ల మెజార్టీలను టీడీపీ సాధించింది. రెంటాలలో 1792, పాలువాయి 158, పశర్లపాడు 23, మల్లవరం గ్రామంలో 8 ఓట్ల మెజార్టీలను వైఎస్సార్‌సీపీ కైవశం చేసుకుంది. రెంటచింతల మండల చరిత్రలో గత ఏ సార్వత్రిక ఎన్నికలలోనూ ఏ టీడీపీ అభ్యర్థికి దక్కని మెజార్టీ జూలకంటి బ్రహ్మానందరెడ్డికి దక్కిందని టీడీపీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

కన్నాకు అభినందనలు : కోనేటి నరసింహారావు

విశాలాంధ్ర-రొంపిచర్ల : ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికలలో సత్తెనపల్లి అసెంబ్లీ నియోజకవర్గం నుండి అత్యధిక మెజారిటీతో గెలుపొందిన టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణను గురువారం మండల కేంద్రమైన రొంపిచర్లకు చెందిన పిడుగురాళ్ళ కెవిఆర్ విద్యా సంస్థల డైరెక్టర్ కోనేటి నరసింహారావు కలిసి అభినందనలు తెలిపారు. అదేవిధంగా దీనమ్మ అండ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఛైర్మన్ గరికపాటి శంకర్రావు కూడా కన్నా లక్ష్మీనారాయణను కలిసి అభినందనలు తెలిపారు. తనకు అభినందనలు తెలిపేందుకు వచ్చిన వారికి కన్నా లక్ష్మీనారాయణ కృతజ్ఞతలు తెలిపారు.

పిన్నెల్లి అరెస్టు ? టెన్షన్లో వైసీపీ శ్రేణులు..

విశాలాంధ్ర - నరసరావుపేట : ఈవీఎంల ధ్వంసం, సందర్భంగా దాడులు చేసిన కేసుల్లో గురువారం వరకు హైకోర్టు షరతులతో కూడిన ముందస్తు బెయిల్ పై నరసరావుపేటలో ఉంటున్న మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామ కృష్ణారెడ్డిని బెయిల్ సమయం ముగియనుండటంతో పోలీ సులు అరెస్టు చేస్తారని సమాచారం. హైకోర్టు ఆదేశం ప్రకా రం ప్రతిరోజు జిల్లా ఎస్పీ కార్యాలయంలో పిన్నెల్లి రామకృష్ణారెడ్డి తకం చేయాల్సి ఉంది. ఈ మేరకు గురువారం సాయంత్రం ఐదు గంటలకు ఆయన ఎస్పీ కార్యానికి వెళ్లి సంతకం చేసి వచ్చారు. రాత్రి 12 గంటల వరకు ఆయనకు బెయిల్ అర్హత ఉంటుందని అనంతరం అరెస్టు చేసే అవకాశం ఉందని తెలుస్తుంది. పిన్నెల్లి కేసులకు సంబంధించి హైకో ర్టులో పొద్దు పోయే వరకు వాదనలు జరుగుతున్నట్లు సమాచారం. వాదనలు పూర్తయితే అరెస్టు, లేక బెయిలు అనే అంశం తేలనుంది. పిన్నెల్లి అరెస్టుపై వైసీపీ శ్రేణుల్లో ఉత్కంఠ నెలకొంది.

ఎన్నికల్లో బెట్టింగ్ డబ్బులతో పరారైన మధ్యవర్తులు

– గగ్గోలు పెడుతున్న బెట్టింగ్ రాయుళ్లు

విశాలాంధ్ర-నరసరావుపేట : పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేట నియోజకవర్గంలో సుమారు పది కోట్ల రూపాయలు బెట్టింగ్ డబ్బులతో ముగ్గురు మధ్యవర్తులు పరారైన విషయం గురువారం వెలుగులోకి వచ్చింది. రొంపిచర్ల మండలం పరగటిచర్లకి చెందిన ఆదినారాయణ అనే మధ్యవర్తి వద్ద సుమారు ఏడు కోట్ల రూపాయలు, రొంపిచర్ల గ్రామంలో వెంకయ్య అనే మధ్యవర్తి కోటిన్నర, నరసరావుపేట మండలం దొండపాడులో మరో మధ్యవర్తి వద్ద కోటిన్నర రూపాయలు బెట్టింగ్ రాయుళ్లు కలిపినట్లు తెలిసింది. ఎన్నికల ఫలితాలు తెలిసినప్పటి నుంచి మధ్యవర్తులు సెల్ స్విచ్ఛాఫ్ చేసుకుని కనిపించకుండా పోయినట్లు సమాచారం. మధ్యవర్తులు పరారు అవ్వడంతో బెట్టింగ్ రాయుళ్లు గగ్గోలు పెడుతున్నారు. నరసరావు పేట నియోజక వర్గంలో వందకోట్ల మేర బెట్టింగులు జరిగినట్లు సమాచారం.

వృద్ధులకు అన్నదానం

విశాలాంధ్ర - సత్తెనపల్లి : అన్నదానం ఎంతో పవిత్రమైన కార్యక్రమం అని బుచ్చయ్య పాలెం మాజీ సర్పంచ్ పరుచూరి పూర్ణచంద్రరావు అన్నారు. జన చైతన్య సమితి ఆధ్వర్యంలో సత్తెనపల్లిలోని ఆదరణ అనాధ వృద్ధుల శరణాలయంలో పెదకూరపాడు మండలం బుచ్చియపాలెం గ్రామ మాజీ సర్పంచ్ పరుచూరి పూర్ణచంద్రరావు జన్మదినోత్స వాన్ని పురస్కరించుకొని ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు, జన చైతన్య సమితి ప్రతినిధులు పాల్గొన్నారు. నియోజకవర్గ కేంద్రమైన పెదకూరపాడులో పూర్ణచంద్ర రావు జన్మదిన సందర్భంగా మజ్జిగ పంపిణీని చలివేంద్రం వద్ద జన చైతన్య సమితి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నిర్వాకులు పాలడుగు శ్రీధర్ కొర్రపాటి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఎన్డీయే కూటమి అభ్యర్థులకు శుభాకాంక్షలు

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్ : రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి విజయ దుందుబి మోగించడాన్ని స్వాగతిస్తూ అదేవిధంగా ఎంతో అనుభవం గల రాజకీయవేత్త చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా త్వరలో ప్రమాణ స్వీకారం చేయుచున్న సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తూ ఎమ్మెల్యేలకు, ఎంపీలకు శుభాకాంక్షలు తెలిపారు. స్థానిక బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర యువజన కార్యాలయంలో గురువారం క్రాంతికుమార్ మాట్లాడుతూ తెలుగుదేశం కూటమి విజయానికి సహకరించిన బీసీలందరికీ ధన్యవాదములు తెలిపారు. అలాగే ఓటమి చెందిన అభ్యర్థులు కూడా ప్రజాక్షేత్రంలోకి వచ్చి ప్రజల కోసం నిరంతరం వారికి అండదండలుగా ఉండాలని కోరారు. మంత్రి మంత్రివర్గంలో బీసీలకు రావలసిన 50 శాతం వాటాను ఇవ్వాలని డిమాండ్ చేశారు. బీసీల ఓటు బ్యాంకు 60 శాతం ఉందని, మంత్రిత్వ శాఖలో 50 శాతం వాటాను బీసీలకు ఇస్తామని చంద్రబాబు నాయుడు మాట ఇచ్చారని, ఆ మాటను నిలబెట్టుకోవాలని కోరారు. అలాగే ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం ప్రతి నిమిషం కూడా బీసీలకు రావాల్సిన సబ్ ప్లాన్ నిధులు, ఫలాలు, అభివృద్ధి మీద పని చేస్తూనే ఉంటుందని క్రాంతి కుమార్ తెలియజేశారు.

టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీల విజయోత్సవ ర్యాలీ

విశాలాంధ్ర-తాడేపల్లి : కుంచనపల్లి గ్రామంలో బుధవారం సాయంత్రం తెలుగుదేశం, జనసేన, బీజేపీ పార్టీలు విజయ దుందుభి మోగించిన శుభ సందర్భంగా "విజయోత్సవ" ర్యాలీ గురు వారం జరిగింది. ఈ ర్యాలీలో తాడేపల్లి మండల టీడీపీ, అధ్యక్షులు అమరా సుబ్బారావు, కుంచనపల్లి గ్రామ జనసేన పార్టీ అధ్యక్షులు మేకల రాజా, కుంచనపల్లి టీడీపీ అధ్యక్షులు కానుగోలు కోటేశ్వరరావు, తాడేపల్లి మండల జనసేన పార్టీ ఉపాధ్యక్షులు పసుపులేటి అశోక్, కుంచనపల్లి గ్రామ తెలుగుదేశం పార్టీ, జనసేన, బీజేపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు అందరూ పెద్ద సంఖ్యలో పాల్గున్నారు.

అమరావతి రాజధానిలో పర్యటించిన విజయనగరం ఎంపీ

విశాలాంధ్ర-తుళ్లూరు : అమరావతి రాజధాని ప్రాంతమైన తుళ్లూరులోని అమరావతి ధర్నా శిబిరంలోని రైతులను విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పల నాయుడు మర్యాదపూర్వకంగా కలిశారు. అమరావతి రైతులు, మహిళల త్యాగం వృధా కాలేదని అప్పల నాయుడు అన్నారు. రైతులతో కలిసి జై అమరావతి అని నినాదాలు చేశారు.

కాట్రగడ్డ మధు ఆధ్వర్యంలో ఘనంగా సంబరాలు

విశాలాంధ్ర-తాడేపల్లి : మంగళగిరిలో నారా లోకేష్ భారీ విజయం సాధించడంతో అలాగే టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి భారీ మెజార్టీ గెలుపొందటంతో గురువారం సాయంత్రం వడ్డేశ్వరం రాధా రంగానగర్‌లో టీడీపీ నాయకులు కాట్రగడ్డ మధు సుధనరావు ఆధ్వర్యంలో సంబరాలు ఘనంగా నిర్వహించారు. టపాసలు కాల్చి మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో ఈపూరి బాబు, కామినేని సాంబశివరావు, దాసరి శివనాగేంద్రం, ఎర్రంశెట్టి గణేష్, కామినేని మౌనిక, వడ్డేశ్వరం అబ్రహం, చావలి సురేష్, వెంపల సాయికిరణ్, జోరుగ దాసు, కామినేని త్రినాథ్,రాకేష్, షేక్ ఇమాంస, కొడవటి సురేష్, షేక్ జానీ, కాట్రగడ్డ లక్ష్మి, పుసులూరి సుగుణ, ఎర్రంశెట్టి వెంకన్న, వడ్డేశ్వరం పండు, మునిపల్లి జోసఫ్, గురువిందపల్లి లక్ష్మణరావు, వడ్డేశ్వరం తంబి, బాబు, నూతక్కి అఖిల్, చిలువరి సంతోష్, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆపరేషన్ కగార్‌ను నిలిపివేయాలి : పీడీఎం నాయకులు



విశాలాంధ్ర-నరసరావుపేట : ఆపరేషన్ కగార్ పేరుతో దండకారణ్యంలో ఆదివాసుల హననాన్ని వ్యతిరేకిస్తూ శుక్రవారం గుంటూరులో జరిగే సభను జయప్రదం చేయాలని ప్రజా సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. ఈ మేరకు పీడీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు వై.వేంకటే శ్వరరావు గురువారం ప్రకటన విడుదల చేశారు. దండకారణ్యం ప్రాంతంలో జనవరి నెల నుండి నేటి వరకు సుమారు 140 మంది ఆదివాసులు, మావోయిస్టులను ఎదురు కాల్పుల పేరుతో కాల్చి చంపడం, ఆదివాసీ మహిళలపై పసి పిల్లలపై, హత్యా చారాలు, వైమానిక దాడులు, డ్రోన్ దాడులు నిత్య కృత్యం అయ్యయని పేర్కొన్నారు. దండకారణ్యం నేడు రక్తం వడుతూ మరో గాజాలాగా నిలబడ్డదని కేంద్ర, రాష్ట్ర పాలకులు తమ స్వార్థం కోసం కార్పొరేట్ కంపెనీలతో అనేక ఒప్పందాలు చేసుకొని ఆదివాసి ప్రాంతాల్లో మైనింగ్ కొల్ల కొట్టడం కోసం ప్రయత్నిస్తున్నారని అన్నారు. దీనికి వ్యతిరేకంగా ఆదివాసులు, పోరాడుతున్నారు. ఆదివాసుల పై దాడులకు నిరసనగా శుక్రవారం ఉదయం 10 గంటలకు గుంటూరు బ్రాడీపేట 2/7లో కొరి టాల భవన్ (సిపిఎం పార్టీ కార్యాలయం)లో పౌర హక్కుల సంఘం ఆధ్వర్యంలో జరిగే సభను జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఇటీవల ఛత్తీస్‌ఘడ్‌నిజనిర్ధారకు వెళ్లిన బృందం సభ్యులు పాల్గొని ప్రసంగిస్తారని అన్నారు. పీడీఎం రాష్ట్రకమిటీ సభ్యులు వై. వెంకటేశ్వరరావు, నల్లపాటి రామారావు, జిల్లా కార్యదర్శి జి. రామకృష్ణ, పౌర హక్కుల సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చికెనం చిన్న పేర్కొన్నారు.

ఎన్ఎంఎస్‌కు 9 మంది విద్యార్థులు ఎంపిక



విశాలాంధ్ర-శావల్యాపురం : డిసెంబరులో జరిగిన జాతీయ ప్రతిభా ఉపకార వేతన ప్రవేశ పరీక్షలో శావల్యాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 9 మంది విద్యార్థులు ఎంపిక అయినట్లు ప్రధానోపాధ్యాయురాలు బొడ్డపాటి విజయలక్ష్మీ గురువారం తెలిపారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ ఎన్ఎంఎస్ ప్రవేశ పరీక్షల్లో వివిఎల్. ప్రసన్న 143 మార్కులు సాధించి జిల్లా స్థాయిలో మూడో ర్యాంకు సాధించిందని, అలాగే తమ విద్యార్థులు గాయత్రీ, శివ అంకమ్మ, శ్రీనాగ లక్ష్మీ, ప్రసన్నాంజనేయులు, దివ్య, నాగ అఖిల్, అలేఖ్య, వెంకటేశ్వరరావులు అర్హత సాధించినట్లు తెలిపారు. వీరికి 9వ తరగతి నుంచి ఇంటర్ వరకు ఏడాదికి రూ.12 వేలు చొప్పున ఉపకారం అందుతుందన్నారు. ఎంపికైన విద్యార్థులను ఉపాధ్యాయులు శ్రీనివాసరాజు, బెజవాడ నాగేశ్వరరావు, భువనేశ్వరి, రాగుల రాధాకృష్ణమూర్తి అభినందించారు.

నేడు సత్తెనపల్లికి కన్నా రాక

విశాలాంధ్ర- సత్తెనపల్లి : ముగిసిన సార్వత్రిక ఎన్నికలలో ఉమ్మడి అభ్యర్థిగా అఖండ విజయం సాధించిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సత్తెనపల్లి అసెంబ్లీ నియోజకవర్గ శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ శుక్రవారం సత్తెనపల్లికి మొదటిసారిగా విచ్చేస్తున్నట్లు కన్నా కార్యాలయ వర్గాలు గురువారం తెలిపాయి. విజయం సాధించిన అనంతరం మొదటిసారిగా సత్తెనపల్లి విచ్చేస్తున్న కన్నా లక్ష్మీనారాయణకు గుంటూరు రోడ్ లోని సాగర్ కెనాల్స్ నుండి భారీ ఎత్తున స్వాగతం పలికేందుకు తెలుగుదేశం జనసేన భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు ఏర్పాటు చేస్తున్నారు.శుక్రవారం కార్యకర్తలకు కన్నా లక్ష్మీనారాయణ అందుబాటులో ఉంటారని తెలిపారు.

పుస్తకాలను చదివి విజ్ఞానవంతులు కావాలి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ప్రతి ఒక్కరూ గ్రంధాలయంలోని వివిధ పుస్తకాలను చదివి విజ్ఞానవంతులు కావాలని గుంటూరు జిల్లా గ్రంథాలయ కార్యదర్శి వంకదారి సుబ్బరత్నమ్మ కోరారు. వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా గత 23 రోజుల నుంచి స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని మహిళా బాలల గ్రంధాలయం నందు 'వేసవి విజ్ఞాన శిబిరం' నిర్వహించారు. ఈ సందర్భంగా 45 మంది విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొని వివిధ యాక్టివిటీస్ చేశారు. కథలు చదవడం, చెప్పడం, పద్యాలు నేర్చుకుని చెప్పడం, డ్రాయింగ్ వేయడం, యోగా చేయడం తదితర యాక్టివిటీస& చేశారు. వివిధ రంగు పేపర్లతో వివిధ రకాల పేపరు క్రాఫ్ట్ నేర్చుకుని పేపర్‌తో ఫ్లవర్ వాజ్‌లు, ఫ్లవర్స్, డెకరేషన్ వస్తువులు తయారు చేశారు. అదేవిధంగా శిబిరంలో నిర్వహించిన వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థినీ, విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అనంతరం సుబ్బరత్నమ్మ మాట్లాడుతూ చదువు కున్న ప్రతి ఒక్కరూ గ్రంథాలయంలో సభ్యులుగా చేరి పుస్తక పఠనాన్ని అలవర్చుకోవాలని కోరారు. గ్రంథాలయంలో అందించే సేవలను సద్వినియోగ పరుచుకోవాలని పేర్కొన్నారు. పిల్లలందరూ గ్రంథాలయ సభ్యులుగా చేరి గ్రంథాలయంలోని కథలు, పుస్తకాలను ఇంటికి తీసుకెళ్ళి చదివి అనం తరం మార్చుకునే ప్రయత్నం చేయాలని గ్రంథాలయ అధికారి బి.శకుంతల కోరారు. గ్రంథాల యంలో పోటీ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న విద్యార్థులు, గ్రంథాలయ సిబ్బంది పి. కోటేశ్వరి, పి. సుధాకర్, సీహెచ్ లక్ష్మి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్‌గా ప్రభుత్వ స్కూల్ టీచర్ సురేష్ పాల్గొన్నారు. పోటీలలో గెలుపొందిన విద్యార్థినీ, విద్యార్థులకు గ్రంథాలయ కార్యదర్శి వి. సుబ్బరత్నమ్మ బహుమతులు అందజేశారు.

విద్య పరమార్థాన్ని చాటి చెప్పే 'సూర్యోదయం' టెలిఫిలిం షూటింగ్ ప్రారంభం



విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : విద్య నేర్చుకోవడం ద్వారా అజ్ఞాన తిమిరాల నుంచి విజ్ఞాన కాంతులు తన టెలి ఫిలిమ్స్ ద్వారా చాటి చెబుతున్నట్లు టెలి ఫిలిమ్స్ కథా రచయిత, నిర్మాత, దర్శకుడు గన్నె నాగ వాసు దేవరావు పేర్కొన్నారు. గురువారం స్థానిక ఏటీ అగ్రహారం రామిరెడ్డి నగర్‌లోని తన నివాసంలో విద్య ప్రాధాన్యతను తెలియజెప్పే 'సూర్యోదయం' టెలి ఫిలిం నిర్మాణం ప్రారంభమైంది. విశ్వ సంకీర్తన ఆచార్య తుర్లపాటి, శంభయాచార్య, జి వెంకటేశ్వరరావులు తొలి ముహూర్తపు షాటుకు క్లాప్ కొట్టి ప్రారంభిం చారు. సూర్యోదయం షార్ట్ ఫిలిం కథా పరంగా మహిళల విద్యా ప్రాధాన్యతను గురించి తీస్తున్నట్లు తెలియజేశారు. చిత్రంలో వి.హాను మంతరావు, కె.మమత, సుకన్య, ఎన్.సత్యనారాయణ చారి, పి.హరి నాథ్ బాబు, నాగవేణి, తదితర 30 మంది నటీనటులు నటిస్తున్నారన్నారు. పాటలు బి.శ్రీలక్ష్మి, ఎ.సుధారాణి, ఎడిటింగ్ కెవీ మల్లికార్జునా చారి, కెమెరా అశోక్ బాబులు సహకరిస్తున్నట్లు వాసుదేవరావు వివరించారు.

వేసవి చిత్రకళా శిబిరం



విశాలాంధ్ర-తెనాలి : స్థానిక గంగానమ్మ పేటలోని ఆదర్శ్ స్కూల్‌లో ఆంధ్రా ప్యారీస్ ఆర్ట్ సొసైటీ, ఆదర్శ్ స్కూల్ సంయుక్త ఆధ్వ ర్యంలో వేసవి చిత్రకళా శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని నిర్వాహకులు తెలిపారు. విద్యార్థులు ఎంతో శ్రద్ధతో చిత్రలేఖ నం నేర్చుకున్నారని చెప్పారు. చిత్రలేఖనం పోటీలలో సీనియర్స్ విభా గంలో కౌసిలి శ్రద్ధ ఈదర రుత్విక్, కౌసిలి, సహస్రలు విజయం సాధిం చారు. గెలుపొందిన విద్యార్థులకు జయశేఖర్ అభినందనలు తెలు పుతూ క్రమశిక్షణ, కృషి, పట్టుదలతో సాధించలేనిది ఏమీ లేదని, భవిష్య త్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని విద్యార్థులను మోటివేషన్ చేశారు.